రాగం: హిందోళం

తాళం: ఆది

వచ్చెను అలమేలు మంగ (ఈ)

పచ్చల కడియాల పణతి చెలంగ

1. బంగారు చేదివిటీలు పూని

శృంగారవతులు వేవేలు రాగా

రంగైన వింజామరలు వీవ

మాంగల్యలీల సొంపగు జవరాలు

2. రంభాది సతులెల్ల చేరి ఎదుట

గంభీర గతులను మీర నటనా

రంభములను మేలుకోరి కొలువ

అంభోజాక్షుడౌ వేంకటేశు నొయ్యారి